విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 18, జూన్ 2024

ఆకాశన్నంటిన కూరగాయల ధరలు..కిలో టమోటా రూ.90

విశాలాంధ్ర-చాగలమర్రి : కూరగాయల రేట్లు భగ్గుమంటున్నాయి. చాగలమర్రి



వారపు సంతలో కూరగాయల రేట్లు ఆకాశన్నంటాయి. కూరగాయల ధరలు సామాన్యుల నడ్డి విరిస్తున్నాయి. ఇంతధర వెచ్చించి కొనలేమని సామాన్య, మధ్య తరగతి ప్రజలు అంటున్నారు. మార్కెట్లో టమోటా కిలో రూ. 90, మిర్చి రూ.120, కాకరకాయలు రూ.120, చిక్కుడుకాయలు 160, బీరకాయలు రూ.120, క్యారెట్ రూ.100, బీన్స్ రూ.160, అల్లం రూ.200 పై మాటే. ఏకూరగాయ చూసినా కేజీ రూ.80 నుంచి రూ.100 పైనే పలుకుతుండటంతో కొనలేకున్నామని సామాన్య ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని కూరగాయల ధరలను అదుపు చేయాలని పేద, మధ్య తరగతి ప్రజలు కోరుతున్నారు.

మంత్రి లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ: ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఆమె సోదరుడు ఆళ్లగడ్డ తాలూకా పార్టీ యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్‌రెడ్డిలు సోమవారం లోకేష్ ను కలిశారు. విజయవాడలోని నివాసంలో మంత్రి లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆళ్లగడ్డ అభివృద్ధి గురించి ఆయనతో చర్చించినట్లు తెలిసింది. నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని లోకేష్ హామీ ఇచ్చినట్లు సమాచారం.

టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటసానిని కలిసిన మంత్రి

విశాలాంధ్ర-బనగానపల్లె : చంద్రశేఖర్‌రెడ్డిని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ



జనార్దన్‌రెడ్డి కుటుంబ సమేతంగా మర్యాద పర్వకంగా భేటీ అయ్యారు. బీసీ జనార్ద న్‌రెడ్డి ఎన్నికల్లో తన గెలుపుకు కృషి చేసిన కాటసాని చంద్ర శేఖర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి కాటసాని చంద్రశేఖర్ రెడ్డి దంపతులు బీసీ జనార్దన్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో భాస్కర్‌రెడ్డి, టీచర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన ఇటిక్యాల టీడీపీ నేత

విశాలాంధ్ర- కొలిమిగుండ్ల: రోడ్లు భవనాశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



దంపతులను మండలంలోని ఇటిక్యాల టీడీపీ నాయకులు శివారెడ్డి సోమవారం కలసి శుభాకాంక్షలు తెలిపారు. యాగంటి క్షేత్రంలోని బీసీ దంపతులకు ఆయన పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించి అభినందించారు. మంత్రి బీసీ ఆధ్వర్యంలో నియోజవర్గం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వీరి వెంట పరమేశ్వర్‌రెడ్డి టీడీపీ నాయకులు ఉన్నారు.

మంత్రి బీసీని కలిసిన సుబ్బారెడ్డి

బనగానపల్లె: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ఆపార్టీ ప్రధాన కార్యదర్శి ధర్మవరపు సుబ్బారెడ్డి బీసీ నివాసం మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మారపు సుబ్బారెడ్డి మాట్లాడుతూ మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన బీసీ జనార్దన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం చైర్మన్ సీనయ్య, పకీరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నాగరాజు, రఘురాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్ వేడుకలకు హాజరైన రబ్బాని గ్రూప్ అధినేత



విశాలాంధ్ర-నందికొట్కూరు: స్థానిక కర్నూలు రోడ్డులోని ఈద్గా పరిసర మైదానంలో సోమవారం ముస్లింలు, మతపెద్దలు అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ పర్వదిన ప్రార్థన వేడుకల్లో పాల్గొన్నారు. ఈవేడుకలకు రబ్బాని గ్రూప్ అధినేత అల్-హాజీ-హాజీ మహబూబ్ సాహెబ్, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బానీ, కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్‌తో పాటుగా మత పెద్దలు పాల్గొన్నారు. అనంతరం రబ్బాని గ్రూప్ అధినేత హాజీ మహబూబ్ సాహెబ్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ అనునది త్యాగానికి ప్రతీక అని ప్రపంచంలోనే ప్రజలు శాంతి సామరస్యాలతో సుభిక్షంగా ఉండాలంటూ ప్రార్థన వేడుకల్లో అల్లాను ప్రార్థించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన ముస్లిం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-నంద్యాల: మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపి

ణీ 38వ వార్డు టీడీపీ నాయకులు రాముడు చేశారు. స్థానిక 38వ వార్డు పారిశుద్ధ్య కార్మికులకు బక్రీద్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని, నంద్యాల ఎమ్మెల్యేగా గెలుపొంది మైనారిటీ సంక్షేమం, న్యాయశాఖ మంత్రిగా ఎన్ఎండి ఫరూక్ ప్రమాణ స్వీకారం చేసిన శుభసందర్భంగా కార్మికులకు దుస్తులు పంపిణీ చేసినట్లు టీడీపీ నాయకులు బుడగ జంగాల రాష్ట్ర నాయకులు బుగ్గరాముడు తెలిపారు.

వైసీపీ నాయకుడు వీరస్వామి మృతి

విశాలాంధ్ర-నందికొట్కూరు: నందికొట్కూరు వైసీపీ పట్టణ ప్ర ధాన కార్యదర్శి



మార్కెట్‌రాజు తండ్రి దాసరి వీరస్వామి ఆదివారం రాత్రి అనా రోగ్యంతో బాధపడుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న పట్టణ పురపాలక సంఘం చైర్మన్ సుధాకర్ రెడ్డి మృతుడి స్వగృహానికెళ్లి మృతుని పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. చైర్మన్ వెంట వైసీపీ వార్డు ఇంచార్జులు ఉస్మాన్ బేగ్, రమేష్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

హాజీఅలీ దర్గాలో మొక్కు తీర్చుకున్న నరేష్ బాబు

విశాలాంధ్ర-నంద్యాల: ఇటీవల జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో ఎన్డిఏ కూటమి అధికారంలోకి రావడంతో పాటుగా ఎమ్మెల్యే, ఎంపీలుగా ఎన్ఎండి.ఫరూక్, ఎంపీగా శబరి గెలవాలని కోరున్నది జరగడంతో అజ్మీర్ షరీఫ్, బొంబాయిలోని హాజీ అలీ దర్గాను సందర్శించి చాదర్ ఫాతెహా సమర్పించడం జరిగిందని జిల్లా టీడీపీ ఐటీడీపీ అధ్యక్షులు డి.నరేష్‌బాబు తెలిపారు. అందులో భాగంగానే సీఎంగా నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రిగా ఎన్.ఎండి.ఫరూక్ ప్రమాణ స్వీకారం చేసినట్లు పేర్కొన్నారు. ఎంపీ గా శబరి సైతం బాధ్యతలు చేపట్టనుందన్నారు.

చట్టాల నిర్వహణపై పోలీసులకు అవగాహన తప్పనిసరి జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-నంద్యాల: కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన కొత్త చట్టాలు అనగా లిభారతీయ న్యాయ సంహితలి అనేది రిపబ్లిక్ ఆఫ్ ఇండియాలో అధికారిక క్రిమినల్ కోడ్. ఇది బ్రిటిష్ ఇండియా కాలం నాటి ఇండియన్ పీనల్ కోడ్ (ఐపిసి) స్థానంలో డిసెంబర్ 2023లో ప్రవేశపెట్టబడింది. ఇది జూలై 1, 2024 నుండి అమలులోకి వస్తుంది. కావున పోలీస్ అధికారులకు, వారి సిబ్బందికి అవగాహన కల్పించేందుకు జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ట్రైనింగ్ క్లాసులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నేడు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో పోలీస్ అధికారులు సిబ్బంది అనగా స్టేషన్ రైటర్, అసిస్టెంట్ రైటర్, కోర్ట్ కానిస్టేబుల్, సిసిటిఎన్ఎస్ కానిస్టేబుల్ అందరూ ఈ ట్రైనింగ్ క్లాసులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ క్లాసుల ముఖ్య ఉద్దేశం కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ప్రతిరోజు నిర్వహించే ఈ ట్రైనింగ్ క్లాస్ లకు స్టేషన్ లోని పోలీస్ అధికారి నుండి కానిస్టేబుల్ వరకు హాజరయ్యే విధంగా ఎస్డిపిఓలు, ఇన్స్పెక్టర్లు చర్యలు తీసుకోవాలని, ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో వచ్చిన కొత్త చట్టాల (సెక్షన్స్) గురించి ఒక చార్ట్ రూపంలో ప్రతి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ట్రైనింగ్ క్లాస్ ల అనంతరం ప్రతి స్టేషన్ పరిధిలో ఒక పరీక్షను నిర్వహించాలని మంచి మార్కులు వచ్చిన వారికి బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ కార్యాలయం నుండి ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కె.ప్రవీణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ జె.వి. సంతోష్ పాల్గొన్నారు.

యాగంటీశ్వరుడి సన్నిధిలో మంత్రి బీసీ దంపతులు

విశాలాంధ-బనగానపల్లె : మండల పరిధిలోని యాగంటి ఉమామహేశ్వరి స్వామిని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, సతీమణి బీసీ ఇందిరమ్మ, కుమార్తె అల్లుడు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి బీసీ జనార్థన్ రెడ్డికి ఆలయ ఈవో, టిడిపి కార్యకర్తల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గణపతి స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ ఉమామహేశ్వర స్వామి వారికి అభిషేకం పలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాతపాడు సర్పంచ్ బెడుదల మహేశ్వర్ రెడ్డి, యువ నాయకుడు సంకేశ్వర్ రెడ్డి, మాజీ చైర్మన్ బాలిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రామ్‌శేఖర్, సీఐ గంట సుబ్బారావు టీడీపీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర కరువు బృందానికి నివేదికలు సిద్ధం చేయండి- టెలికాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-నంద్యాల: ఈనెల 20 తేదీలోగా కేంద్ర కరువు బృందం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో కరువుకు సంబంధించి 12 మండలాల్లో జరిగిన నష్టాన్ని స్పష్టంగా, అర్థమయ్యే రీతిలో వివరించేందుకు నివేదికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కరువుబృంద పరిశీలకుల పర్యటనపై జాయింట్ కలె క్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ గత రబీలో 12 మండలాల్లో నెలకొన్న కరువు పరిస్థితులను తెలుసుకునే నిమిత్తం కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇంటర్ మినిస్టీరియల్ టీం ఈనెల 20న జిల్లాలోని ఉయ్యాలవాడ, దొర్నిపాడు, కోవెలకుంట్ల మండలాల్లో పర్యటిస్తుందన్నారు. ప్రధానంగా దెబ్బతిన్న పంటలకు సంబంధించి స్పష్టమైన రీతిలో మండలానికి నాలుగైదు ఫోటోలతో పాటు నివేదికలు కూడ సిద్ధం చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిని ఆదేశించారు. అలాగే పశుగ్రాస కొరతపై పశుసంవర్ధకశాఖ, ప్రకటించిన కరువు మండలాల్లో కూలీలకు కల్పించిన పనులపై డ్వామా, గ్రామాలలో నీటి రవాణాపై గ్రామీణ నీటి సరఫరా, నీటి లభ్యతను బట్టి రబీలో సాగుకు సరఫరా చేసిన సాగునీటి వివరాలను ఇరిగేషన్, భూగర్భ జల శాఖలకు సంబంధిం చిన అధికారులు నివేదికలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత మండలాల్లో దెబ్బతిన్న పంటలు, తాగు,సాగునీరు సమస్యలు తదితర కరువుకు సంబంధించిన స్పష్టమైన ఫోటోలు ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా ప్రదర్శించాలన్నారు. రైతులతో ముఖా ముఖీ, ఇతర అనుబంధ శాఖల అధికారులతో సమన్వయం, రూటు మ్యాపు తదితర అంశాలపై నివేదికలు తయారుచేసి మంగళవారం ఉదయం జరిగే సమావేశానికి తీసుకురావాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర బృంద సభ్యుల వివరాలు, వారికి కేటాయించిన లైజన్ అధికారులు కూడా కరువు పరిస్థితులపై పూర్తిస్థాయి అవగాహన ఉండి బృందానికి వివరించేలా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.

ఈ టెలికాన్ఫె రెన్సులో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్‌రెడ్డి, డిఆర్ఓ పద్మజ, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

యాగంటీశ్వరుడి సన్నిధిలో కలెక్టర్..ఎస్పీ దంపతులు

విశాలాంధ-బనగానపల్లె : యాగంటి మండల పరిధిలోని యాగంటి ఉమామహేశ్వర స్వామిని కర్నూలు జిల్లా కలెక్టర్ జి సృజన దంపతులు, కర్నూలు ఎస్పీ కృష్ణ కాంత్ దంపతులు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన కలెక్టర్, ఎస్పీ దంపతులకు ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఉమామహేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సిపి శ్రీనివాసరెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : పట్టణంలోని సిపి శ్రీనివాసరెడ్డి స్వగృహంలో సోమవారంఆళ్లగడ్డ ప్రైవేట్ స్కూల్ కరస్పాండెన్స్,ప్రిన్సిపల్స్ అందరు కేంద్ర కాటన్ బోర్డు మాజీ సభ్యులు, టిడిపి తాలూకా నాయకులు సిపి శ్రీనివాసరెడ్డికి గజమాల వేసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఆళ్లగడ్డ కూటమి అభ్యర్థి భూమా అఖిలప్రియ విజయంలో కీలకపాత్ర పోషించిన వాసును అభినందించారు. ఈ సందర్భంగా వాసు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్ రెడ్డి, మల్లేశ్వర రెడ్డి, ఓబన్న, అమీర్ భాష, సాయి ప్రభాకర్, మహబూబ్ బాషా, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

మాట తప్పని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు

విశాలాంధ్ర-నంద్యాల: మాటతప్పని సీఎం చంద్రబాబు అని టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్ పేర్కొన్నారు. విజయవాడ ఉండవల్లిలో చంద్రబాబు నివాసంలో బక్రీద్ పండుగ పర్వదినాన సీఎంను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకుడు చంద్రబాబు అని, ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో ప్రధాన అంశాలైన ఐదింటిపై సంతకాలు చేయడం హర్షణీయమన్నారు. ముఖ్యంగా ఐదేళ్లలో ఒక్కఉద్యోగం ఇవ్వని వైసీపీ ప్రభుత్వంపై నిరుద్యోగులు రగిలిపోతున్నారని, అయితే సీఎం మొదటి సంతకమే డీఎస్సీపై పెట్టడం, రైతులకు నష్టం చేకూర్చే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు, రూ.4వేలు పెన్షన్ చేయడం, నైపుణ్యగణనపై సంతకాలు చేయడం ఎంతో అభినందనీయమన్నారు.

నీటిముంపు బాధితులకు న్యాయం చేస్తా-కలెక్టర్ డా.శ్రీనివాసులు

విశాలాంధ్ర-నంద్యాల : శ్రీశైలం ప్రాజెక్టు క్రింద సర్వం కోల్పోయి ఆ గ్రామాల్లోనే జీవనం సాగిస్తున్న నిరుపేదలకు న్యాయం చేస్తానని నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు హామీ ఇచ్చారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం, జానాల గూడెం, బలపాలతిప్ప గ్రామాల నిరుపేదలు, చెంచు గిరిజనులు నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులును కలెక్టరేట్ లో కలిసి వినతిపత్రం అందించారు. నీటిముంపు భాదితుల సమస్యలు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు వివరించగా పోలీస్, ఇరిగేషన్, రెవిన్యూ, పంచాయతీరాజ్ తదితర అధికారులతో త్వరలో సమావేశం జరిపి పూర్తి వివరాలు సేకరించి నీటిముంపు గ్రామాల్లోనే గ్రామాలను నమ్ముకొని స్థిర నివాసం ఉంటున్న వారికే న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

త్యాగానికి మారుపేరు బక్రీద్- ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ప్రముఖులు

విశాలాంధ్ర-నంద్యాల : త్యాగ నిరతికి, అల్లాహ్‌పై విశ్వాసానికి ప్రతీకగా బక్రీద్ పండుగ (ఈద్ ఉల్ ఆదా) అని న్యాయశాఖ, మైనార్టీ సంక్షేమ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఈసందర్భంగా స్థానిక భీమవరం రాస్తాలో ఉన్న ఈద్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొన్నారు. మౌలానా అబ్దుల్ హాది ప్రవక్త సూచించిన మార్గదర్శకాలను ముస్లిం సోదరులకు వివరించారు. ధనికులు తప్పకుండా కుర్బానీ ఇవ్వాలని ప్రవక్త మార్గం అనుసరణీయమని ఆయన పేర్కొన్నారు. అనంతరం మంత్రిఫరూక్ మాట్లాడుతూ స్వార్థం, అసూయ, రాగద్వేషాలులేని త్యాగనిరతిని వ్యాపింపచేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశమని, అన్ని గుణాల కన్నా దాన గుణమే ఉత్తమమన్నది బక్రీద్ పండుగ సారాంశమన్నారు. ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం ప్రవక్త అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈబక్రీద్ పండుగ జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రవక్తల అచంచలమైన భక్తి, త్యాగనిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటి చెబుతుందన్నారు.

ఈద్గాలను అభివృద్ధి చేస్తా-మంత్రి ఫరూక్

నంద్యాలలో భీమవరం రహదారిలోని పాత ఈద్గాలను అభివృద్ధి చేస్తానని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నందుకు వచ్చిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్‌లో ఉన్న ఈద్గాను తానే అభివృద్ధి చేశానని, అదే తరహాలో అభివృద్ధి చేసేందుకు సిఎం చంద్రబాబుతో మాట్లాడి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధికి ఎంత నిధులు కావాలో ఒక ప్రణాళికబద్ధంగా ఎస్టిమేట్ తయారు చేయాలని ఆయన కమిటీ అధ్యక్షులు మనియార్ ఖలీల్ ను కోరారు. పలువురు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో మంత్రి ఫరూక్ ను కలిసి ఈద్ ముబారక్ తెలిపారు.

ఉయ్యాలవాడ: త్యాగాన్ని, సహనాన్ని, దానగుణాన్ని, సోదర

భావాన్ని,శాంతి సామరస్యాలనుపెంపొందించే బక్రీద్ పండుగను సోమవారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రంలోని నూరాన్ మసీద్, జామియా మసీదు నుండి ముస్లిం సోదరులు ఇబ్రహీం, ఇస్మాయిల్, జబిదుల్లా త్యాగాలను స్మరించుకుంటూ ర్యాలీగా కుందునది ఒడ్డున ఉన్న ఈద్గా వద్దకు చేరుకున్నారు. మౌలానా శంషుద్దీన్ ముస్లిం సోదరులతో ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. ఈ సందర్భంగా మత గురువు బక్రీద్ పండుగ విశిష్టతను క్లుప్తంగా వివరించారు. అనంతరం ఒకరినొకరు పలకరించుకుంటూ ముస్లిం సోదరులు పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ కన్వీనర్

ఉయ్యాలవాడ: మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో బక్రీద్ పండుగ పురస్కరించుకొని మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ, ముస్లిం సోదరులు సోదర భావంతో మెలగాలని అన్నారు. అనంతరం వారికి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు బోరెడ్డి నర్సిరెడ్డి, బోరెడ్డి దస్తగిరిరెడ్డి, సొసైటీ మాజీ ఉపాధ్యక్షుడు చింతా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె: త్యాగానికి ,సత్యానికి ప్రతీకగా బక్రీద్ పర్వ

దినమనీ పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ఈద్ ఆల్ అదః పండుగను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా సయ్యద్ అబ్దా ల్ హుస్సేన్ ఖాద్రి మాట్లాడుతూ త్యాగానికి ప్రతిరూపంగా నిలిచే ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

రుద్రవరం: మండల పరిధిలోని పలు గ్రా మాలతో పాటు మండల కేంద్రంలో సోమవారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతోబక్రీదు పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మసీదు వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం మత పెద్దలు ముస్లిం పవిత్ర ప్రవచనాలను బోధిస్తూ త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండుగను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో

వందలాది మంది ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

చాగలమర్రి: మండల పరిధిలో బక్రీద్ పర్వ దిన వేడుకలు

ముస్లిం మైనారిటీ పెద్దల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగాయి. మండలం చాగలమర్రి, ముత్యాలపాడు, పెద్ద వంగలి,చిన్నవంగలి,మద్దూరు,మల్లెవేముల,గొడెగనూరు,శెట్టి వీడు తదితర గ్రామాల్లో పండుగను భక్తిశ్రద్ధ లతో జరుపుకున్నారు. ఉదయం ఊరేగింపుగా మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ధార్మికో ఉపన్యాసం చేశారు. చాగల మర్రి ఈద్గా వద్ద ప్రభుత్వ ఖాజీ యూనస్ మాట్లాడుతూ దైవ ప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకుంటున్నారన్నారు. త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని అన్నారు. ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా మైనారిటీ లందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ దాన గుణం, సేవాగుణం అలవర్చుకోవాలని చెప్పారు. పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు. బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్బానీని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ రమణయ్య పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

భక్తిశ్రద్ధలతో బైరాపురంలో బక్రీద్ వేడుకలు

మిడుతూరు: స్వార్థం ,అసూయ రాగద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగనిరతిని వ్యాపించ చేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశమని బైరాపురం టిడిపి సీనియర్ నాయకులు శాఖర్‌వలి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ముస్లిం మైనార్టీ సోదరులు అత్యంత వైభవంగా బక్రీద్ పండుగ వేడుకలు జరుపుకున్నారు. ఒకరినొకరు ఆలిగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితం కోసం అల్లాహ్ ఆజ్ఞ మేరకు మహ్మద్ ప్రకవత్త తన ప్రియ కుమారుల్లో ఒకరిని త్యాగం చేయడానికి సిద్ధపడగా.. ఆ త్యాగాన్ని స్మరిస్తూ జరుపుకునే పండుగే ఈద్- అల్- అదా. జీవితంలో ఎదురయ్యే ఎలాంటి సమస్యలకు వెరవకుండా దేవునిపై విశ్వాసాన్ని కలిగి, సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ చాటుతుంది. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు కొంత పంచి పెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదు అనే స్ఫూర్తి సూత్రంతో సంతోషకరంగా నా ముస్లిం సోదరులంతా కుటుంబ సమేతంగా పండుగ జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఆళ్లగడ్డ : మండలంలో బక్రీద్ పర్వదిన వేడు

కలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహిం చుకున్నారు. పట్టణంలో ముస్లిం సోదరులు మసీదులు, దివ్య జ్ఞాన మందిరం వద్ద నుంచి సామూహికంగా తక్బీర్ చదువు తూ లింగందిన్నె రోడ్డులో ఉన్న ఈద్గా వద్దకు చేరుకున్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ధార్మికో ఉపన్యాసం చేశారు. ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ సాదిక్ మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక బక్రీద్ అన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపు కుంటున్నారన్నారు. ప్రతిఒక్కరూ దానగుణం, సేవాగుణం అలవర్చుకోవాలని చెప్పారు.ముస్లిం సోదరులు ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్బానీని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు. ఈద్గా వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నంద్యాల రూరల్ : నంద్యాల మండల పరిధిలోని పలు గ్రామాల్లో అత్యంత భక్తిశ్రద్ధల మధ్య కుల మతాలకు అతీతంగా బక్రీద్ వేడుకలు నిర్వహించారు.ముస్లిం సోదరులకు హిందువులు, తదితరులు వారిని ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్బానీని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు. బక్రీద్ పురస్కరించుకొని ముస్లింల రాకతో ఈద్గా ప్రాంగణాలు కిక్కిరిశాయి.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 18, జూన్ 2024

చిన్న సన్నకారు వ్యాపారస్తులే అధికార పార్టీ నాయకుల లక్ష్యం

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : పేద,మధ్య తరగతి ప్రజలు పూట గడపడం కోసం ఫుట్ పాత్ పై చిన్న,సన్న కారు వ్యాపారాన్ని కొనసాగిస్తూ జీవనం గడుపుతున్నారు.ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన చిన్న,సన్న కారు వ్యాపారస్తుల దయనీయమైన పరిస్థితులు ఎదురవుతూనే ఉంటాయి. వైసీపీ ప్రభుత్వంలో ఫుట్‌పాత్‌పై తోపుడు బండ్లు,రేకు డబ్బాలు (షెల్టర్స్)ఏర్పాటు చేసుకుని చిన్న, సన్న కారు వ్యాపారాలు కొనసాగిస్తున్న పేద, మధ్య తరగతి ప్రజలే అధికారపార్టీ నాయకులు టార్గెట్‌గా చేస్తూ అక్రమ సంపాదనకు పాల్పడుతున్నారు.వైసీపీ ప్రభుత్వంలో ఆపార్టీనాయకులు చేసిన దందాలనే ప్రస్తుత అధికారపార్టీ నాయకులు కొనసాగించేందుకు చిన్న, సన్నకారు వ్యాపారస్తులనె టార్గెట్‌గా చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నారు. పేద మధ్య తరగతి ప్రజలు చిన్న, సన్న కారు ప్రజలు ఫుట్‌పాత్‌పై పండ్లు, టిఫిన్ సెంటర్, బీడీబంక్ పలు రకాల వ్యాపారాలు కొనసాగిస్తూ జీవనాధారం సాగించే విధంగా ప్రజలపై బెదిరింపులకు పాల్పడుతూ అక్రమ సంపాదనకు పూనుకుంటున్నారు. ఒక్కోడబ్బా, తోపుడు బండికి నెలకు రూ.వెయ్యి నుంచి రూ.3 వేల వరకు తోపుడుబండ్లకు కూడా ఇదే పరిధిలో అక్రమంగా వసూలు చేస్తూ కొనసాగుతున్నాయి. ప్రైవేట్ దుకాణాలలో బాడుగులు భరించలేక ఫుట్ పాత్ పై వ్యాపారాలు కొనసాగిస్తున్న పేద ప్రజలపై దౌర్జన్యాలకు పాల్పడడం ఎంతవరకు సమంజసం ప్రజా ప్రతినిధులు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రధాన రహదారులు,కూడళ్లలో, అధిక జనాభా సమకూర ప్రదేశాల్లో ఫుట్ పాత్ పై వ్యాపారాలు కొనసాగిస్తున్నారంటే అధికార పార్టీ నాయకులకు నెల మామూలుగా అందజేస్తూ వారి ప్రోత్సలం తోనే వ్యాపారం కేంద్రాల నిర్వాకం జరుగుతుందని ప్రజల్లో ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.సుదీర్ఘ 30 ఏళ్ల పాటు అధికారపార్టీ అండదండలతో అక్రమ సంపాదనకు పాల్పడుతున్న అధికారపార్టీ నాయకుల చేతుల్లో సామాన్య వ్యాపారస్తులు పూర్తి స్థాయి లో విసిగి చెంది పోయారని చెప్పవచ్చు.ఆదోని నియోజకవర్గం సుదీర్ఘ చరిత్రను ప్రజల మార్పు కోరిక మేరకు బీజేపీ ఎమ్మెల్యేడా.పార్థసారథి వాల్మీకి ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే డా.పార్థసారథి వాల్మీకిపై ఎంతో నమ్మకాన్ని ఉంచి ఆదోని నియోజకవర్గం ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపిన విషయం పరిగణించాల్సిన అవసరం నాయకులపై ఎంతైనా ఉంది. పట్టణ కేంద్రంలో దందాలు, దౌర్జన్యాలకు నిలయాలుగా ఉన్నాయని చెప్పవచ్చు. ఫుట్‌పాత్ చిన్న,సన్నకారు వ్యాపారస్తుల జీవనాధారాన్ని దృష్టిలో ఉంచుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న అధికార పార్టీ నాయకులను కట్టడి చేయాల్సిన బాధ్యత ఎమ్మెల్యే డా.పార్థసారథిపై ఎంతైనా ఉంది.

చిన్నసన్న కారు వ్యాపారస్తుల కడుపు కొడితే సహించం
సీపీఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్

జీవనాధారం భారమై అతితక్కువ పెట్టుబడులతో చిన్న సన్న కారు వ్యాపారాన్ని ఫుట్‌పాత్‌పై కొనసాగిస్తూ పేద మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని అండగా నిలవాల్సిన అధికార పార్టీ నాయకులు అక్రమంగా బాడుగుల పేరుతో వసూళ్లకు పాల్పడటం సహించబోమన్నారు. సంబంధిత ఘటనపై ఎమ్మెల్యే డా. పార్థసారథి దృష్టి సారించి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న దందాలు అరికట్టాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.ఫుట్ పాత్ పై చిన్న సన్నకారు వ్యాపారస్తుల చేత వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలిస్తే ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

పిడుగుపాటుకు మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సాయం-ఎంపీ నాగరాజు

విశాలాంధ్ర-తుగ్గలి: మండల పరిధిలోని రామలింగాయపల్లిలో పిడుగుపాటుకుగురై సుంకన్న,కామేశ్వరిలు మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఈ విషయం తెలుసుకున్న ఎంపీ నాగరాజు సోమవారం రామలింగాయపల్లి చేరుకొని మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.10వేల చొప్పున ఆర్థికసాయం చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ పిడుగుపాటుకు ఇద్దరు మృతి చెందడం బాధాకరమన్నారు. వర్షాకాలంలో పిడుగులతో కూడినవర్షం వచ్చినప్పుడు పొలాలకు వెళ్లే వారు, గొర్రెలు, పశువుల కాపరులు జాగ్రత్త వహించాలని తెలిపారు. ఎంపీ వెంట మాజీ జడ్పీటీసీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, కొమ్ము వెంకటేష్,తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకోవాలి

మండల పరిధిలోని రామలింగాయపల్లిలో ఆదివారం రాత్రి కురిసిన అకాల వర్షానికి పిడుగు లతో కూడిన వర్షం పడడం ఆ పిడుగుపాటుకు ఇద్దరు గొర్రెల కాపరులు సుంకన్న,కామేశ్వరి అను వారు మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యామని సుల్తాన్ అన్నారు.గొర్రెల కాపారులైన సుంకన్న,కామేశ్వరి కుటుంబాలకు ప్రభుత్వం స్పందించి ఒక్కొక్క కుటుంబానికి పది లక్షల రూపాయలను ఇచ్చి ఆదుకోవాలని సుల్తాన్ ప్రభుత్వాన్ని కోరారు.

వడ్డెరుల గన్ను బండలపై కాదు రాజ్యాధికారంపై ఎత్తాలి

విశాలాంధ్ర- హెూళగుంద: వడ్డెర కులస్తులు ఐక్య మత్యంతో మెలగాలని, రాజకీయంగా ఉన్నత శిఖరా లకు ఎదగాలని వడ్డే ఓబన్న సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఓర్సు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు పీట్ల రాము కోరారు. సోమవారం స్థానిక మండలంలో నిర్వహించిన వడ్డెర ఐకమత్య కార్యక్రమం లో భాగంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎరుకల, యానాది, లంబాడాలతో కలుపుకొని విముక్తి జాతులుగా జీవిస్తూ ఉన్న వడ్డెరులను మళ్లీ తిరి గి ఎస్టి జాబితాలో చేర్చాలని అన్నారు.దేశంలో 13రాష్ట్రాల్లో వడ్డెరలు ఎస్సీ, ఎస్టీలుగా పరిగణించి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్నారన్నారు అయితే ఏపీలో బీసీ-ఏలుగా గుర్తించడంతో ప్రభుత్వ సంక్షేమఫలాలు వారికి అందకుండా పోతున్నాయన్నారు. వడ్డెర్ల ఐకమత్యంతో మెలిగి వడ్డెరుల గన్ను బండలపై కాదు రాజ్యాధికారంపై ఎత్తాలని అన్నారు. ఈకార్యక్రమంలో వడ్డెర సేవా సమితి మండల అధ్యక్షుడు ఎర్రిస్వామి, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు మారెన్న,అంజని,శినప్ప, వెంకటేష్ ,మరి స్వామి, నాగేంద్ర హనుమంతు,తాయప్ప వడ్డే కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రజక వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-కర్నూలు : రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీలను అమలుపరచాలని రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం ఏపీ రజక వృత్తిదారుల సంఘం కర్నూల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు సి.ముక్కన్న అధ్యక్షతన వీరనారి ఐలమ్మ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గురుశేఖర్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల ముందు రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. 1982లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సందర్భంగా ఉమ్మడి రాష్ట్రం టీడీపీ 1983లో అధికారం లోకి వచ్చిన తర్వాత రజక ఫెడరేషను ఏర్పాటు చేశారు కానీ, ఫెడరేషన్ ద్వారా ఇప్పటివరకు రజక వృత్తిదారులకు పనిముట్లు, రుణాలు ఆర్థిక సహకారం అందించేవారన్నారు.గత ప్రభుత్వం ఫెడరేషన్‌ని కార్పొరేషన్ చేసి రజక కార్పొరేషన్ కొరకు నిధులు కేటాయించకుండా కాలయాపన చేయడం జరిగిందని గుర్తు చేశారు. తక్షణమే రజక కార్పొరేషన్‌కి రూ.వెయ్యి కోట్ల బడ్జెట్ ను కేటాయించాలన్నారు. గతంలో ఫెడరేషన్ ద్వారా రజక సొసైటీలు రాష్ట్రంలో వేల సంఖ్యలో రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. వాటికి రుణాలు అందియడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించి గత ఫెడరేషన్లను పునఃప్రారంభించాలి సొసైటీల కు కార్పొరేషన్ ద్వారా బ్యాంకుతో నిమిత్తం లేకుండా 90% సబ్సిడీతో రుణాలు అందించాలని వారు కోరారు, స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాల పూర్తయిన నేటికీ కూడా రజక వృత్తిదారులపై దాడులు సాంఘిక బహి ష్కరణలు జరుగుతున్నాయని వీటిని అరికట్టేందుకు మన రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ తరహాలో సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు, గీత మత్స్య చేనేత కార్మికులకు ఇచ్చిన విధంగా సామాజిక సేవ వృత్తి చేసే రజక వృత్తి దారులకు రూ.5 వేలు పెన్షన్ మంజూరు, యువగలం పాదయాత్రలో లోకేష్ రజక లాండ్రీ షాపులకు దోబిగాట్లకు 500 ఉచిత యూనిట్లు విద్యుత్తులో ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చారనీ దాన్ని అమలు, విశ్వకర్మ కౌశల్య యోజన లబ్ధిదారులకు అకౌంట్లో డబ్బులు జమ కాలేదని తక్షణమే ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఈ పథక లబ్ధిదారులకు బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేయాలని కోరారు.

సకల శాస్త్రాలు గీతను ఆశ్రయింపై ఆధారపడినవే

విశాలాంధ్ర-కర్నూలు : భగవద్గీతను ఆశ్రయించుకుని సకల శాస్త్రాలు న్నాయని, గీతను అధ్యయనం చేస్తే సకల శాస్త్రాలు అధ్యయనం చేసినట్లు అవుతుందని శ్రీ విద్యా ప్రకాశానందగిరి

స్వామి గీతా ప్రచార సంఘం అధ్యక్షులు డి.వి.రమణ అన్నారు. కర్నూలు పట్టణం, ఎస్.ఆర్.పేట, సంకల్భాగ్ లో వెలసిఉన్న శ్రీ గీతా ప్రచార ధామం నందు ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులందరితో కలిసి సామూహికంగా సంపూర్ణ భగవద్గీత పారాయణం చేశారు. ఈ సందర్భంగా వారు భగవద్గీత ప్రాశస్త్యాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కళ్ళే వేణుగోపాల్ శర్మ మాట్లాడుతూ మానవ జీవితం పరమార్థం తెలుసుకోవాలంటే మానవుడిగా జన్మించిన ప్రతివ్యక్తి భగవద్గీత చదివి తీరాలన్నారు. భగవద్గీత భగవంతుని అమృత వాణి అని, అది సాటి లేని సంపద అన్నారు. జీవితం పరిపూర్ణత్వం చెందాలంటే భగవద్గీతను ఆశ్రయించాలని రచయిత్రి, తరిగొండ వెంగమాంబ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు పసుపులేటి నీలిమ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గీతా ప్రచార సంఘం కార్యదర్శులు సింహాద్రి రమేష్, ఎస్.రమేష్, ఇల్లూరి రమణ, మహాబలేష్, జగదీష్, అనిల్, టి.నారాటి. నారాయణ,తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరికీ సీటు కేటాయించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండలో ఇంటిగ్రేటెడ్, నెంబర్ 2 వసతి గృహాలలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సీట్లు ఇవ్వాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్ డిమాండ్‌చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పత్తికొండ నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని, ఈప్రాంత గ్రామీణ విద్యార్థులు చదువుల నిమిత్తం పత్తికొండకు వచ్చి విద్యాభ్యాసం చేస్తుంటారని, వసతి గృహాలలో ఉండి చదువుకునేందుకు అప్లై చేస్తే సంబంధిత అధికారులు సీట్లు లేవని చెప్పడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. అప్లై చేసుకున్న ప్రతి విద్యార్థికి వసతి గృహాలలో ప్రవేశం కల్పించాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

రైలు కిందపడి బీటెక్ విద్యార్థి ఆత్మహత్య

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : రైలు కిందపడి మోహన్ బాబు అను బీటెక్ చదువుతున్న ఈశ్వర్(20) అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం రాత్రి ఆదోని-నగరూరు రైల్వే స్టేషన్ల మధ్య చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆదోని మండల పరిధిలోని పెసలబండకుకి చెందిన వెంకటేశ్వర్లు తన కుటుంబంతో ఆదోని పట్టణ పరిధిలోని మంజునాథ్ ఎస్టేట్లో నివాసం ఉంటున్నాడు. అయితే జీవితంపై విరక్తి కలిగి ఈశ్వర్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.కాగా నిత్యం సెల్ఫోన్తో కాలయాపన చేస్తుండగా తండ్రి మందలించినందుకు క్షణికావేశంతో ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చునని అనుమానిస్తున్నారు.రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-కర్నూలు ఎడ్యుకేషన్ : విద్యారంగంలో టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని పాణ్యం, కోడుమూరు ఎమ్మెల్యేలు గౌరు చరిత, బొగ్గుల దస్తగిరిల దృష్టికి డిటిఎఫ్ జిల్లా శాఖ తీసుకువచ్చింది. నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేలకు డిటీఫ్ జిల్లాశాఖ అభినందనలు, ఘశుభాకాంక్షలు తెలియజేసింది. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిమ్మప్ప, రత్నం ఏసేపు, బజారప్ప, సుబ్బారాయుడు గోపాలు, రాఘవేంద్రరావు, సోమశేఖర్ ,హుస్సేని, మనోహర్ పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో జారీచేసిన 117 జీవో వల్ల ప్రాథమిక విద్య నాశనం అయిందని ఈ జీఓ రద్దుచేసి ప్రాథమిక విద్యార్థులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేలను డిటిఎఫ్ జిల్లా శాఖకోరింది. బైజుస్ కంపెనీతో కుదుర్చుకున్నకున్న ఒప్పందాలు రద్దు, టోఫెల్, ఐబి సిలబస్‌ను రద్దు చేయాలని కోరారు. ప్రతినెల ఒకటో తేదీని జీతాలు చెల్లించాలని, ఉద్యోగులకు బాకీ పడ్డ పాత బకాఈలను చెల్లించాలని కోరారు. టీచర్ల పై పెట్టిన అక్రమ కేసులను కొట్టివేయాలని, నిర్బంధాలు అమలు చేయకూడదని కోరారు. ఎన్నికల సందర్భంగా సస్పెండ్ అయిన ఉపాధ్యాయులను విదులలోకి తీసుకోవాలని కోరారు.

మీఇంటి ముంగిటకు కిరాణా సౌకర్యం

విశాలాంధ్ర-కర్నూలు: పండ్లు, కూరగాయలు, చిల్డ్ ఉత్పత్తులు, సౌందర్యం, బేబీ, పర్సనల్ కేర్, మరియు పెట్ ఉత్పత్తులు, ఇతర నిత్యావసరాలు వంటి తడి మరియు పొడి కిరాణా సరుకుల యొక్క ఫుల్-బాస్కెట్ కిరాణా సరుకుల సర్వీస్ అమేజాన్ ఫ్రెష్ 130 నగరాలకు విస్తరించినట్లు అమేజాన్ ఇండియా సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది.అమేజాన్ ఫ్రెష్ సెల్లర్స్ పండ్లు మరియు కూరగాయలను 11,000కి పైగా రైతుల నుండి సేకరిస్తారని '4-స్టెప్ నాణ్యతా తనిఖీ ద్వారా ఉత్పత్తి యొక్క నాణ్యతను నిర్ధారిస్తారని తెలిపారు. వారపు/నెలవారీ బాస్కెట్ ను రూపొందిస్తున్నప్పుడు ఉత్తేజభరితమైన డీల్స్ పొందుతారని శ్రీకాంత్ శ్రీరామ్, డైరెక్టర్, అమేజాన్ ఫ్రెషన్ ఇన్ఇలా అన్నారు. దేశంలో 130 పట్టణాల్లో మా కస్టమర్స్ యొక్క ఇంటి ముంగిటకు మేము తాజా ఉత్పత్తి, నిత్యావసరాలు తెస్తామన్నారు.ప్రతినెల 1 నుండి 7 వరకు సూపర్ వేల్యూడేస్‌తో కస్టమర్స్ తమ నెలవారీ బాస్కెట్‌ను విలువతో రూపొందించుకోవచ్చు.

బక్రీద్ శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు : బక్రీద్ పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డిని, స్థానిక వైఎస్సార్సీపీ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జ్ బుట్టా రేణుక కుటుంబ సభ్యులను జామియ మసీదు కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలసి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. జామియా మజీద్ ప్రెసిడెంట్ ఖాసిం బేగ్ మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు ఉప అధ్యక్షులు రియాజ్ అహ్మద్, మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, 5, 15,16 వార్డుల కౌన్సిలర్లు అమాన్, ఇసాక్, వహీద్, కోపరేటివ్ సొసైటీ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ రాజశేఖర్, మాజీ డైరెక్టర్ సయీద్ చంద్ రజాక్, మున్సిపల్ కో-ఆప్షన్ నెంబర్ ఖాజా ఎంతఈ భాష, జామియా మజీద్ డైరెక్టర్ భాష నజీర్, 9,14 వార్డుల ఇంచార్జి మెహబూబ్‌బేగ్,సోషల్ మీడియా మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.



వెల్దుర్తి: మండలంలో సోమవారంముస్లింలు బక్రీద్ పండగను ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఎన్‌హెచ్ 44 హైవే దగ్గర ఉన్న ఈద్గా ఆవరణంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రపంచ దేశాలు శాంతి సామరస్యంతో ఉండాలని ప్రజలందరూ ఆరోగ్యంగా అష్ట ఐశ్వర్యంతో కలిగి ఉండాలని వర్షాలు సకాలంలో పడి పంటల దిగుబడి అధికంగా ఉండాలంటూ ప్రార్థించారు. హైవే సమీపంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఎస్సై సునీల్ కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

మత ప్రవక్తల త్యాగాలకు ప్రతీక బక్రీద్

విశాలాంధ్ర-చిప్పగిరి : ఇస్లాం మత ప్రవక్తల త్యాగాలకు ప్రతీకకు గుర్తుగా బక్రీద్ పండుగను ముస్లింలు జరుపుకుంటారని భంభం సాహెబ్ వంశీయులు డాక్టర్ ఆరిఫ్ ఉద్దీన్ ఖాదిరి, సయ్యద్ హర్షద్ ఖాదిరి పేర్కొన్నారు. చిప్పగిరి భంభం సాహెబ్ వద్ద ఉన్న ఈద్గాలో సోమవారం జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒకసారైనా మక్కాయాత్ర చేయాలని వారు కోరారు. ప్రతి ఒక్కరూ కుర్బానీ ఇవ్వడానికి కృషి చేయాలన్నారు. అల్లా పేరున దాన ధర్మాలు చేయడం నమాజ్ చేయడం తప్పనిసరి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ముల్లా పెద్ద సత్తార్, కోఆప్షన్ సభ్యుడు నర్వ ఖాన్, అబ్దుల్ మునాఫ్, సుల్తాన్ సాబ్, షేక్షావలి, లాలెప్ప, వన్నూరు సాహెబ్ పాల్గొన్నారు. సత్తార్ హాజీ, భంభం సాహెబ్ ప్రత్యేక చదివింపులు నిర్వహించారు.

కర్నూలు: త్యాగం, కరుణ, సహనాన్ని చాటి చెప్పే పండుగ బక్రీద్. కర్నూలు

నగరంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న పాత ఈద్గాలో ఈద్‌ఉల్ ఆదా నమాజ్ మత పెద్దలతో కలిసి చేశారు.నగర ముస్లిం సోదరులందరికీ బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.అలాగే రాయల్ ఫంక్షన్ హాల్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు హాఫిజ్‌ఖాన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

కల్లూరు: బక్రీద్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో

ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ మేరకు సోమవారం మండల పరిధిలోని తడకనపల్లి చిన్నటేకూరు, బస్తిపాడు, దొడ్డిపాడు, ఉలిందకొండ, పుసులూరు, పెద్ద కొట్టాల, లక్ష్మీపురం తదితర గ్రామాలలోని ముస్లిం సోదరులు నూతన బట్టలు ధరించి ముస్తాబు చేసిన ఈద్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా అమీర్ సాహెబ్ లు మౌలానాలు పండగ యొక్క విశిష్టత పై తెలియజేస్తూ శాంతి మార్గంలో జీవనం సాగించి ముందుకు నడవాలని వారు పిలుపునిచ్చారు . బక్రీద్ అంటే బకర్ ఈద్ అని అర్థం. బకర్ అంటే జంతువు, ఈద్ అంటే పండుగ అని అర్థం. జంతువును ఖుర్బాని ఇచ్చే పండుగ కాబట్టి దీనిని ఈదుల్ ఖుర్బాని అని కూడా అంటారు. మహ్మదీయుల క్యాలెండర్ ప్రకారం జిల్‌హజ్ నెలలో బక్రీద్ పండుగ వస్తుంది. జిల్‌హజ్ నెల పదోరోజున ఈ పండుగ జరుపుకుంటారు. ముస్లింలు సంవత్సరాన్ని హిజ్రీ అంటారు. హిజ్రీ అంటే వలసపోవడం. మహ్మద్ ప్రవక్త మక్కా నుంచి మదీనాకు తరలివెళ్లడాన్ని హిజ్రీగా పేర్కొంటారన్నారు.. ప్రతి ముస్లిం తన జీవితకాలంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలన్నది ఇస్లాం సూత్రాల్లో ఒకటి. త్యాగ, మనోవాంఛ, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను కూడా విడిచిపెట్టి మానవతను వెదజల్లాలన్నదే బక్రీద్ పండుగలో ఆంతర్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన మైనార్టీ నాయకులు గౌండ హుస్సేన్ భాష, బందే నవాజ్, టైలర్ బందే, ఇదురుభాష, పకీరయ్య, మిన్నెల, గౌండ రఫీ, రషీద్, మహమ్మద్ భాష, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పెద్దకడబూరు : మండల పరిధిలోని కల్లుకుంట, మేకడోణ, చిన్నతుంబళం,

బసలదొడ్డి, హెచ్ మురవణి, పెద్దకడబూరు తదితర గ్రామాలలో సోమవారం ముస్లీం సోదరులు బక్రీద్ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ముస్లీం సోదరులు నూతన దుస్తులు ధరించి ఆయా గ్రామాల శివారుల్లో ఉన్న ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్యంగా పెద్దకడబూరులోని ముస్లీం సోదరులు వస్తాదులు అబ్దుల్ రహమాన్, అబ్దుల్ లతీఫ్ ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత గురువులు అబ్దుల్ రహమాన్, అబ్దుల్ లతీఫ్ బక్రీద్ సందేశమిచ్చారు. త్యాగనిరతికి, దానగుణానికి ప్రతీక బక్రీద్ అని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ త్యాగనిరతిని అలవరుకోవాలని హితవు పలికారు. మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలను ప్రతి ఒక్కరూ అలవరుకొని పాటించాలని తద్వారా అల్లా ముక్తి ప్రసాదిస్తారని తెలిపారు. త్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీకగా బక్రీద్ నిలుస్తోందన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం స్ఫూర్తితో ప్రజలు సత్యం, న్యాయం,ధర్మం, త్యాగం, సహనం, పరోపకారం, బాధ్యతాభావం అలవరచుకోవాలన్నారు. బక్రీద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ మహేష్ కుమార్ గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కోసిగి : త్యాగానికి , సత్యానికి ప్రతీకగా బక్రీద్ పర్వదినమనీ గ్రామ సమీపాన ఉన్న రైల్వే గేట్ దగ్గర ఈద్గా వద్ద సోమవారం మండలం లోని ఆయా గ్రామాల ముస్లిం సోదరులు ఈద్ అల్ అదః (బక్రీద్) పండుగను పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. స్థానికంగా ఉన్న జామియా మసీద్, నూరాని సున్ని, మదీనా, మసీద్ ఏ అక్సా, అన్వరుల్లా ఫారూఖీ మసీదుల నుండి ముస్లిం సోదరులు ర్యాలీగా బయలుదేరి ఈద్గా వద్దకు చేరుకున్నారు. జాకీర్ మౌలానా బక్రీద్ పండుగ యొక్క గొప్పతనాన్ని ప్రసంగించారు.త్యాగానికి ప్రతిరూపంగా నిలిచే ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించారు.ముస్లింల కు రంజాన్ , బక్రీద్ పండుగలు చాలా ముఖ్యమైనవన్నారు . ప్రవక్త ఇబ్రాహీం అలై ఈ సలాం కుమారుడైన ఇస్మాయిల్ ను అల్లా మార్గంలో కుర్బానీ ఇవ్వడం జరిగిందన్నారు.దైవ మార్గంలో బలి ఇవ్వగా వచ్చిన మాంసంలో మూడు భాగాలు చేసి ఒక భాగం పేదవారికి పంచాలని ,మరొక భాగం బంధువులకు,ఇరుగుపొరుగు వారికి , మిగిలిన ఒక భాగం స్వయంగా తినటం కోసమన్నారు. సమాజంలో బీదలు, బంధువులు,ఇతరుల పట్ల ఉండే ఈర్ష్యా-ద్వేషాలను బలి ఇవ్వాలన్నారు.చెడు కోరికలను, చెడు ఆలోచనలను బలి ఇచ్చి , అల్లా మార్గంలో నడిచి ప్రతి ఒక్కరు ప్రీతి పాత్రులు కావాలన్నారు. అల్లా మార్గం శాంతి మార్గమనన్నారు. భూమి పై మనిషి కొన్నేళ్లు మాత్రమే ఉంటాడని , ఉన్నంతకాలం అల్లా ను స్మరించుకోవాలన్నారు. మరణించిన అనంతరం అల్లా మార్గంలో నడిచిన వారికి స్వర్గప్రాప్తులవుతారన్నారు. మన మతాన్ని ఆదరించి పర మతాన్ని గౌరవించాలన్నారు. ప్రతి ఒక్కరి పై దువా చేయాలన్నారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఈద్గా వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ ప్రసాద్ ఆదేశాల మేరకు ఎస్ఐ సతీష్ కుమార్ ఆద్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

హెూళగుంద: మండల కేంద్రమైన హెూళగుందలో సోమవారం ముస్లింలు బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. అహలె హదీస్ పెద్ద మసీదు నుండి ఉదయం 7 గంటలకు ముస్లిం సోదరులు, మహిళలు, పిల్లలు పురవీధుల్లో అల్లాను ప్రార్థిస్తూ కొండమీద ఉన్న ఈద్గాకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మౌల్వి సమీయుల్లా జామై యి ముస్లిం ఉద్దేశించి ప్రసంగిస్తూ దైవ ప్రవక్త ఇబ్రహీం మరియు అతని కుమారుడు ఇస్మాయిల్ అలీసలాం అడుగు జాడల్లో అందరూ నడవాలని ఇబ్రహీం ప్రవక్త త్యాగనిరతిగ బక్రీద్ పండుగ జరుపు కుంటున్నామన్నారు.ఆయన చేసిన గొప్ప బలిదానానికి ప్రతీకగా బక్రీద్ పండుగ ను నిలిచిందని ముస్లింసోదరులు తల్లిదండ్రుల పట్ల గౌరవ మర్యాదలతో నడుచుకోవాలని వృద్ధులు,వికలాంగులు, వితంతువులను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలలో అందరూ కలిసి మనిషి సోదర భావంతో ఉండాలని అన్ని దర్మాలసారాంశం ఒక్కటే అన్ని ధర్మాలను గౌరవించా లని కోరారు. ప్రతి ఒక్క ముస్లిం సోదరులు నమాజ్‌తో పాటు హజ్ యాత్రను చేయాలని హెూళగుంద నుండి 9 మంది హజ్‌యాత్రకు బయలుదేరి ప్రార్థనలు ముగించారని పాదయాత్ర విజయవంతమైనందుకు అభినందిం చారు. ఇరుగు పొరుగు వారితో ఎలాంటి గొడవలు లేకుండా స్నేహభావంతో జీవించాలని ఇదే ఇస్లాం ముఖ్య సందేశం అని స్పష్టం చేశారు.

ఈద్గా ప్రార్థనల్లో ముస్లిం సోదరులతో పాటు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేశారు నమాజు తర్వాత ఒకరికొకరు ఆ లింగనం చేసుకొని ఈద్ ముబారక్ అంటూ ఈద్ శభాకాంక్షలు తెలిపారు.